ChimataMusic.com

# వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం

**చిత్రం: ప్రేమించు పెళ్ళాడు (1985)**

**పాడినవారు:** S P **బాలు**,S **జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం??

కడలి ఒడిలో కలిసిపోతే కల వరం!!

ఇన్ని కలలిక ఎందుకో?? కన్నె కలయిక కోరుకో..

కలవరింతే కౌగిలింతై!!

వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం??

**చరణం 1:**

నిజము నా స్వప్నం.. హో హో

కలనో.. హో హో.. లేనో.. హో హో.. హో!!

నీవు నా సత్యం.. హో హో

ఔనో.. హో హో.. కానో.. హో హో.. హో!!

ఊహ నీవే.. ఆ హ హాహ.. ఉసురు కారాదా.. ఆహా

మోహమల్లే.. ఆ హ హాహ.. ముసురుకోరాదా.. ఆహా

నవ్వేటి నక్షత్రాలు మువ్వల్ని ముద్దాడంగ మువ్వ గోపాలుని రాధికా..

ఆకాశవీణ గీతాలలోనా, అలాపనై నే కరిగిపోనా!!

వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం!!

## చరణం 2:

తందాన తాననన.. తందాన తాననన.. నా..

తందాన తాననన.. తందాన తాననన..

తాకితే తాపం.. హొ హొ

కమలం.. హొ హొ.. భ్రమరం.. హొ హొ.. హొ!!

సోకితే మైకం.. హొ హొ

అధరం.. హొ హొ.. అధరం.. హొ హొ.. హొ!!

ఆటవెలది.. ఆ హ హాహ.. ఆడుతూ రావే.. ఆహా

తేటగీతి.. ఆ హ హాహ.. తేలిపోనీవే.. ఆహా

పున్నాగ కోవెల్లోన పూజారి దోసిళ్ళన్ని యవ్వనాలకు కానుక..

చుంబించుకున్న బింబాధరాల సూర్యోదయాలే పండేటి వేళ!!

వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం

కడలి ఒడిలో కలిసిపోతే కల వరం!!

**ఇన్ని కలలిక ఎందుకో?? కన్నె కలయిక కోరుకో..**

**కలవరింతే కౌగిలింతై!!**

**వయ్యారి గోదారమ్మ.. ఒళ్ళంతా ఎందుకమ్మ కలవరం!!**